E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం :

99598129441-9949356387



PUBLISHED: TELANGANA    సంపుటి :01    సంచిక :149    గురువారం 07 మే 2026    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 08    వెల :05/-


## అర్ధరాత్రి ఒంటరిగా

# బస్ స్టాప్‌లో మహిళ..

●వెంబడించిన 40 మంది పురుషులు!

●రంగంలోకి దిగిన కమీషనర్



2 లో


**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ మే06**

మహిళల భద్రతను నేరుగా పరిశీలించేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి తన యూనిఫాం పక్కన పెట్టి, సాధారణ మహిళ వేషధారణలో రోడ్డుపైకి వచ్చారు. నగరంలో రాత్రిపూట మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను తెలుసుకోవడానికి ఆమె చేసిన ఈ ప్రయత్నం అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఎలాంటి పోలీస్ భద్రత లేకుండా అర్ధరాత్రి బస్ స్టాప్‌లో ఒంటరిగా వేచి ఉన్న కమీషనర్‌కు షాకింగ్ అనుభవం ఎదురైంది. సుమారు 40 మంది పురుషులు ఆమెను అసభ్యకరమైన ఉద్దేశంతో సమీపించారు.

## నెల్లూరు జిల్లాలోని ఇప్కో కిసాన్ సేజ్ నందు అట్టహాసంగా టీడీపీ

# మహానాడు భూమి పూజ

ఉత్సాహంగా పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



2 లో

**నెల్లూరు జిల్లా (తెలుగు గళం న్యూస్ :** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'మహానాడు' కార్యక్రమానికి నెల్లూరు జిల్లాలో లాంఛనంగా భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 44 వసంతాల తెలుగుదేశం పార్టీ సుదీర్ఘ ప్రస్థానంలో, ఈ ఏడాది మహానాడు నెల్లూరులో జరగడం పట్ల పార్టీ శ్రేణుల్లో సర్వత్రా హర్షం వ్యక్తం చేసారు.

## తమిళనాడులో

# తీవ్ర ఉత్కంఠ



2 లో

**తెలుగు గళం :** తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైన టీవీకే అధినేత విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ నుంచి ప్రతికూల స్పందన ఎదురైంది. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు, సంఖ్యాబలం విషయంలో స్పష్టమైన నిబంధనలను గవర్నర్ గుర్తుచేశారు. తగినంత మెజారిటీ లేనిదే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేమని గవర్నర్ స్పష్టం చేయడంతో తమిళనాడులో రాజకీయ సస్పెన్స్ మరింత ముదిరింది.ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మ్యాజిక్ ఫిగర్ 118. అయితే ప్రస్తుత సమీకరణాల ప్రకారం టీవీకే బలం 108 సీట్లు (విజయ్ రెండు చోట్లా గెలవడంతో ఒక సీటుకు రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాబట్టి నికరంగా 107). మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ బలం 5 సీట్లు. దీంతో మొత్తం బలం 112 అవుతుంది.

## ఢిల్లీలో రేవంత్‌కు

# ప్రశంసలు



**తెలుగు గళం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పెద్దలను కలిశారు. ఇటీవల కేరళ అసెంబ్లీ ఎన్నికలలో రేవంత్ ప్రచారం చేయడం బాగా కలిసి వచ్చింది. తెలంగాణలో ఎన్నికల హామీలు అమలు చేస్తున్న తీరుని రేవంత్ ఓటర్లకు వివరంగా తెలియచెప్పారు. ఈ వాదనలు కేరళ ప్రజలను బాగా ఆకట్టు కొన్నాయి. దీంతో కాంగ్రెస్ పెద్దలు రేవంత్ ను మెచ్చుకున్నట్లు సమాచారం.

అంతకుముందు కేంద్ర మంత్రులను రేవంత్ కలిసారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్–IIకు ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ కి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్–II సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని తెలిపారు.

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ –II, ఫేజ్ –III విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రో ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని వివరించారు. ప్రస్తుతం ఫేజ్–I ప్రభుత్వం పరిధిలో ఉండడంతో ఫేజ్–II, ఫేజ్–IIIవిస్తరణ సులభమవుతుందని చెప్పారు. మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ –IIలో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కిలోమీటర్ల మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించిన విషయాన్ని గుర్తుచేశారు.

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ –II ప్రాజెక్ట్‌ను భారత ప్రభుత్వం – తెలంగాణ ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి గారిని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ – భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్ –IIIగా చేపట్టాలని కోరారు. మెట్రో ఫేజ్–III కి సంబంధించిన డీపీఆర్‌ను కూడా ఇప్పటికే సమర్పించామని తెలిపారు.

సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె. శ్రీనివాస్ గారు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి గారు, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి గారు, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్ గారు, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ గారితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు .

## సీవీడ్ ఆదాయంపై

# ఎకనామిక్ మోడల్




2 లో

**అమరావతి, (తెలుగు గళం న్యూస్) :** రాష్ట్రంలోని సముద్ర నాచు ఉత్పత్తులు, విలువ జోడింపు తదితర అంశాల్లో మహిళలు ఆదాయాన్ని ఆర్జించేందుకు వీలుగా ఓ ఎకనామిక్ మోడల్ ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లో సీవీడ్ ఫార్మింగ్ తో స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్యకారులకు అదనపు ఆదాయాల కల్పనపై సీఎం సమీక్ష నిర్వహించారు. సీవీడ్ కల్టివేషన్ ద్వారా ఎస్ హెచ్ జీ మహిళల ఆదాయ మార్గాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచనలు చేశారు. ఏపీలోని సముద్ర తీరప్రాంతాల్లో సీవీడ్ కల్టివేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ను

# సస్యశ్యామలం చేస్తాం

### మంత్రి నిమ్మల



2 లో

**అమరావతి మే 6 (తెలుగు గళం న్యూస్):** సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం వచ్చిన ఆయన బుధవారం మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉండి పోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలవరం తో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు ప్రోగ్రెస్ గురించి వివరించారు. పనులు ఇంత సంక్లిష్టమైపోయి నరకయాతన చవి చూడటానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని ఆయన పేర్కొన్నారు.

## అతుకులు లేని జాతీయజెండా తయారుచేసిన చేనేత కళాకారుడు



2 లో

**అమరావతి (తెలుగు గళం న్యూస్):** అశోక చక్రంతో సహా ఎటువంటి అతుకులు లేని జాతీయ జెండాను 8×12 సైజులో తయారుచేసి పలు అంతర్జాతీయ రికార్డులు సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వేమవరం గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షల రామలింగ సత్యనారాయణ రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ టాలెంట్ అవార్డు, భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సాధించిన రామలింగ సత్యనారాయణ... తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఎగురవేసే 6×12 జెండాను, తర్వాత ఎర్రకోటపై ఎగురవేసే 8ఐ12 జాతీయ జెండాలను తయారుచేశారు.



## ఇక

# పోరుబాట

**తెలుగు గళం :**కాంగ్రెస్ ప్రభుత్వం మీద పోరు యాత్ర చేస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు గర్జించారు.

వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా అప్పట్లో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీల వుడియాలను వేదిక మీద కేటీఆర్ ప్రదర్శించారు.


కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు డిక్లరేషన్‌ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు.

2 లో

## గురు, శుక్రవారాల్లో రాష్ట్ర సచివాలయంలో

# 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్



2 లో

**అమరావతి (తెలుగు గళం న్యూస్) :-** ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు. క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం జరగనుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో జిల్లా కలెక్టర్లతోపాటు... వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన క్రమంలో జరుగుతున్న ఈ 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఇక పోరుబాట

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించలేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపించారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

రెండు మూడు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు.

### అతుకులు లేని జాతీయజెండా తయారుచేసిన

# చేనేత కళాకారుడు

మొదటి పేజీ తరువాయి

జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్ఫూర్తితో తాను తయారు చేసిన జాతీయజెండా ఒక్కసారైనా ఎర్రకోట పై ఎగరాలి, భారత దేశంలోనే అత్యంత అరుదైన ఏకవస్త్ర చేనేత జాతీయ జెండాగా మన ఆంధ్రప్రదేశ్ కి గుర్తింపు రావాలన్నదే తన ఆకాంక్షగా రామలింగ సత్యనారాయణ చెప్పారు. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన చేనేత జాతీయ జెండా (8×12). ఏకరీతిగా అశోక్ చక్రంలో దారాల అల్లిక చాలా కష్టమైనది. చిన్న పొరపాటు వచ్చినా మరలా మొదటి నుంచి అల్లిక ప్రారంభించాలి. అందుకనే ఎక్కువ సమయం (సుమారు 6 నెలలు) తీసుకుంటుంది. అన్నీ సజావుగా సాగితే తొందరగా పూర్తి అవుతుందని అన్నారు. జాతీయ జెండాలోని అశోకచక్రం నేతలో రావాలంటే 1200 గళ్లు గ్రాఫ్ అవసరం. ఒక్క గడి తేడా లేకుండా, మూడు రంగుల దారాలు ఒకదానికి మరొకటి కలవకుండా లింక్ వేసుకుని నేయాల్సి ఉందని తెలిపారు. తన మనసుకు దగ్గరైన చేనేతతో అతుకులులేని జాతీయ జెండా తయారుచేసిన రామలింగ సత్యనారాయణ కృషిని మంత్రి లోకేష్ అభినందించారు.

### గురు, శుక్రవారాల్లో రాష్ట్ర సచివాలయంలో

# 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్

మొదటి పేజీ తరువాయి

పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను మరింత మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయడం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించడమే లక్ష్యంగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్సును సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో భాగంగా తొలి రోజున స్వర్ణాంధ్ర పది సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్డీపీ గ్రోత్, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఫిర్యాదుల పరిష్కారం, పెట్టుబడులు పెట్టిన కంపెనీల గ్రౌండింగ్, ఫైళ్ల క్లియరెన్స్, ఆర్టీజీఎస్ వంటి అంశాలపై సమీక్షించనున్నారు. ఇక పలువురు కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వివిధ అంశాల్లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను... కలెక్టర్ల సదస్సులో ప్రజెంట్ చేస్తున్నారు. ఇలా ప్రజెంట్ చేసిన వాటిల్లో బాగున్నవి... రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో నాలుగు జిల్లాలకు చెందిన కలెక్టర్లు... తాము ఆచరించిన బెస్ట్ ప్రాక్టీసెస్ ను తొలి రోజు ప్రజెంట్ చేయనున్నారు. అలాగే 5, 6 జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రజెంట్ చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు ఏ మేరకు వచ్చిందనే అంశం పైనా సీఎం సమీక్షించనున్నారు. ఇక రెండో రోజు సమీక్షా సమావేశంలో సంజీవని, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్, సంక్షేమం, రెవెన్యూ, ఆదాయార్జనశాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష చేస్తారు. రెండవ రోజు భోజన విరామం అనంతరం జిల్లా ఎస్పీలు సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 06.30 గంటల వరకూ రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది.

# సీవీడ్ ఆదాయంపై ఎకనామిక్ మోడల్

మొదటి పేజీ తరువాయి

ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సెంట్రల్ సాల్ట్ మెరైన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తదితర సంస్థల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వర్చువల్ గా మాట్లాడారు. అమృతా విశ్వ విద్యాపీఠంతో కలిసి మహిళలకు సీవీడ్ కల్చర్ సాగుకు సంబంధించిన అంశాలపై ఓ నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. సీవీడ్ ద్వారా వచ్చే ఆదాయంపై ఓ ఎకనామిక్ మోడల్ ను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సుదీర్ఘమైన తీరప్రాంతంలో సముద్ర నాచు సాగు ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేలా వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి వచ్చేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సీవీడ్ ద్వారా వివిధ ఉత్పత్తులు తయారు చేసేందుకు విలువ జోడించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కూడా సంప్రదించాలన్నారు. మెరైన్ ఉత్పత్తిగా సంపద సృష్టికి సీవీడ్ ఓ కీలకమైన ప్రత్యామ్నాయం అవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫార్మా సహా, న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల్లో ప్రధానమైన ముడిసరుకు గా ఈ సీవీడ్ అంతర్జాతీయ మార్కెట్ ను అందుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

# అర్ధరాత్రి ఒంటరిగా బస్ స్టాప్‌లో మహిళ..



మొదటి పేజీ తరువాయి

మూడు గంటల ఆపరేషన్:

అర్ధరాత్రి 12:30 గంటల నుండి తెల్లవారుజామున 3:30 గంటల వరకు, దాదాపు మూడు గంటల పాటు ఆమె ఒక బస్ స్టాప్‌లో ఒంటరిగా గడిపారు. ఈ సమయంలో, విద్యార్థులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగులతో సహా సుమారు 40 మంది పురుషులు ఆమెను వేధించారు. వారిలో చాలా మంది మద్యం మత్తులో, మరికొందరు గంజాయి వంటి మత్తుపదార్థాల ప్రభావంతో ఉన్నారని రిపోర్టులు చెబుతున్నాయి. ఆమె పోలీస్ కమిషనర్ అని తెలియకనే వారు అసభ్యంగా ప్రవర్తించారు.రాత్రివేళ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ పరిస్థితిని స్వయంగా అంచనా వేయడానికి కమీషనర్ ఈ అండర్‌కవర్ ఆపరేషన్ చేపట్టారు.

తదుపరి చర్యలు:

తమను సమీపించిన 40 మంది వ్యక్తుల వివరాలను సేకరించి, వారి ఐడి కార్డులను పోలీసులు పరిశీలించారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, గట్టిగా హెచ్చరించి పంపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలతో ఎలా ప్రవర్తించాలో వారికి కఠినమైన సూచనలు జారీ చేశారు.

గత అనుభవం:

సుమతికి ఇలాంటి ఆపరేషన్లు చేయడం కొత్తేమీ కాదు. తన సర్వీసు ప్రారంభంలో, సుమారు 25 ఏళ్ల క్రితం కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఆమె ఇలాగే అండర్‌కవర్ ఆపరేషన్ నిర్వహించారు.తెలంగాణ కేడర్‌కు చెందిన ఈ సీనియర్ అధికారి, మే 1న మల్కాజిగిరి కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ తీసుకున్న ఈ ధైర్యవంతమైన నిర్ణయాన్ని హైదరాబాద్ మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున అభినందిస్తున్నారు.

(ఎం ఎ జైనుల్ ఆబిదీన్ ఐరాపురం)

# ఆంధ్రప్రదేశ్ ను సస్యశ్యామలం చేస్తాం.

## మంత్రి నిమ్మల



మొదటి పేజీ తరువాయి

ఇందుకు వెలిగొండ పెద్ద ఉదాహరణ అని అన్నారు. 3000 కోట్ల రూపాయల పనులు మిగిలి ఉండగా జాతికి అంకితం చేసిన ద్రోహి జగన్ గా ఆయన పేర్కొన్నారు. అయినా ఆయనలో కించిత్తు మార్పు రాకపోగా, రఫా రఫా నరుకుతాం, రక్తం చిందిస్తాం, అంటూ బరితెగించి బాహాటంగానే చెబుతున్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే వారు కావాలా? రక్తాన్ని పారించే వాళ్ళు కావాలో ప్రజలు ఆలోచించాలని నిమ్మల ఆవేదన చెందారు.

దాదాపు 20గంటలు వెలిగొండ టన్నెల్స్ లోనే ఉండి లైనింగ్, బెంచింగ్, పనులు పరిశీలించిన మంత్రి ఆ పనుల సంక్లిష్టతను, నాటి జగన్ ప్రభుత్వం నిర్వాకాన్ని చూసి చలించి పోయారు. ఈ నేపథ్యంలోనే వారందరితోపాటు మీడియాతో కూడా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి చెప్పారు. వెలిగొండ పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ధృడ సంకల్పంతో చంద్రబాబు ఉన్నారని మంత్రి చెప్పారు. ఈ కారణంగానే వారం, వారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. తాను పగలు, రాత్రి, టన్నెల్స్ లోనే ఉండి, 5 గ్యాంట్రీల పనితీరును పరిశీలించానని చెప్పారు. మ్యాన్ పవర్, వెహికల్ మూమెంట్ కోఆర్డినేషన్, కార్మికులు, ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని వారికి సూచించినట్లు వివరించారు. క్లిష్టమైన టన్నెల్స్ లో రాత్రింబవళ్ళూ పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు భరోసా కల్పించడానికి, ఉత్తేజాన్ని, విశ్వాశాన్ని పెంచడానికి టన్నెల్స్ లో గడిపానని అన్నారు.
ప్రాజెక్టు అవశ్యకతను కార్మికులు, అధికారులకు తెలియజేయడానికే రాత్రి, పగలు టన్నెల్స్ లో ఉండి పనులను పరిశీలించానని చెప్పారు.

టిబిఎం చిక్కుకున్న చోట 30 మీ నడిచి వెళ్ళే దారిలో 3చోట్ల కొండరాళ్ళు ఊడిపడ్డాయి.

టన్నెల్-2లో 12వ కి.మీ దగ్గర 9.8మీ వ్యాసం, 175మీ పొడవు ఉన్న టిబిఎం మిషన్ టన్నెల్ లో చిక్కుకుపోయిందని వివరించారు.

టన్నెల్ లో చిక్కుకున్న టిబిఎం మిషన్ తొలగింపు పై హైకోర్టులో స్టే ఉంటే గత వైసిపి ప్రభుత్వం స్టే తీసేయించే ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు.
చంద్రబాబు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి టిబిఎం తొలగింపు ఆవశ్యకతను వివరించి స్టే తొలగించేటట్లు చేశారన్నారు. టిబిఎం దగ్గరకు మామూలుగా వెళ్లలేమని జెసిబి మీద వెళ్లి పరిస్థితిని పరిశీలించామని మంత్రి చెప్పారు.

కష్టపడి లైనింగ్, బెంచింగ్ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. అలాగే త్వరలోనే నిర్వాసితులకు 900 కోట్లు అందిచబోతున్నట్లు ఆయన తెలియజేశారు. టన్నెల్స్ నుండి నీళ్ళు తరలించాలంటే టిబిఎం తొలగించాల్సిందేనని అందుకు టిబిఎం మాన్యుఫాక్చరింగ్ కంపెనీతో సంప్రదింపులు చేస్తున్నామని చెప్పారు. వీలైనంత త్వరగా టిబిఎం తొలగించేలా యాక్షన్ ప్లాన్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించి నట్లు ఆయన పేర్కొన్నారు. ఇన్ని సంక్లిష్టమైన పనులతో

వెలిగొండ పూర్తవ్వకుండానే జాతికి అంకితం అంటూ మోసం,దగా చేసిన జగన్ అబద్దాలకు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచాడన్నారు. 22 నెలల్లోనే రాష్ట్రంలో సాగు, తాగు నీరు అందిస్తూ చంద్రబాబు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు.

3850 కోట్లతో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి, 730 కి.మీ దూరంలోని కుప్పానికి నీరందించిన ఘనత తమదేనన్నారు.

సీజన్ మొదలయ్యేలోగా అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువలో క్లిష్టమైన పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, గోదావరి జలాలు ఇటు ఉత్తరాంధ్ర, అటు రాయలసీమకు తరలిస్తా మన్నారు. ఉత్తరాంధ్రలో కీలకమైన 11 ప్రాజెక్టులను 2వేల కోట్లు ఖర్చు చేసి రానున్న రెండేళ్ళలో పూర్తి చేసేలా పనులు చేస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని 2047 నాటికి అగ్రగామిగా నిలపాలని చంద్రబాబు పని చేస్తుంటే, జగన్ అభివృద్ధికి ఆటంకం కల్గిస్తున్నాడని విమర్శించారు. అంతేకాక పొట్టేళ్లను నరుకుతూ ఆ రక్తాన్ని ఫ్లెక్సీలకు అభిషేకం చేస్తూ ప్రజల్లో భయానికి వాతావరణాన్ని సృష్టిస్తున్నాడని అన్నారు. అందువల్లే ప్రజలే ఆ పార్టీని గొడ్డలి పార్టీగా, గొడ్డలి గుర్తుగా పిలుస్తున్నారని రామానాయుడు అన్నారు.

అందువల్ల ప్రజలు నీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసే వాళ్ళు కావాలో, రక్తపాతం సృష్టించేవాళ్లు కావాలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు జలవనురుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, సిఈ రమేష్, ఎస్ఈ అబుతాలేం, ఈఈ లు, ఏజెన్సీ ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలోని ఇఫ్కో కిసాన్ సేజ్ నందు అట్టహాసంగా టీడీపీ మహానాడు భూమి పూజ

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక పూజలు చేయించిన వెంకటగిరి పోలేరమ్మ తల్లి పసుపు, కుంకుమ మరియు పెంచలకోన నుండి చందనంతో వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ పవిత్ర భూమి పూజ వేడుకలో వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ, పార్టీ జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు, మంత్రులు, మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారు మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరులో మహానాడు నిర్వహించడం ఒక పండుగ వాతావరణాన్ని తలపిస్తోందని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా తరలివచ్చే నాయకులు, కార్యకర్తల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమమే ఒక మినీ మహానాడులా జరిగిందని, అందరి కృషితో రాబోయే ప్రధాన కార్యక్రమం బ్రహ్మాండంగా, చారిత్రాత్మకంగా విజయవంతం అవుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన పెట్టుబడుల బోర్డు సమావేశం



అమరావతి BNS మే 06: రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని... కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దుష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు.

సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో...ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ లో రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

# తమిళనాడు లో తీవ్ర ఉత్కంఠ



మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో విజయ్ పార్టీకి మరో 6 మంది ఎమ్మెల్యేల అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టీవీకేకు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు.విజయ్ గవర్నర్‌తో మాట్లాడుతూ, కాంగ్రెస్‌తో పాటు మరికొన్ని చిన్న పార్టీలు తమకు మద్దతు ఇస్తున్నాయని, ప్రమాణస్వీకారం తర్వాత అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకుంటానని వివరించారు. అయితే, ముందే 118 మంది సభ్యుల సంతకాలతో కూడిన మద్దతు లేఖ ఉంటేనే ఆహ్వానిస్తామని గవర్నర్ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.

అన్నాడీఎంకే పార్టీకి ఉన్న 47 మంది ఎమ్మెల్యేలలో సీవీ షణ్ముగం నేతృత్వంలోని ఒక వర్గం (సుమారు 35 మంది) విజయ్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు, పీఎంకే (4), ఐయూఎంఎల్ (2), సీపీఐ (2), సీపీఎం (2) వంటి పార్టీల మద్దతు కూడగట్టడంపై టీవీకే నేతలు చర్చలు జరుపుతున్నారు.

ప్రస్తుతానికి ఈ 6 మంది ఎమ్మెల్యేల కొరత తీరితే తప్ప విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం లేదు. మే 9న ప్రమాణస్వీకారం చేయాలని టీవీకే భావిస్తున్న తరుణంలో, వచ్చే 24 గంటలు అత్యంత కీలకంగా మారనున్నాయి.

# శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

### రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి, 3వేల ఉద్యోగాల కల్పన




అమరావతి BNS మే 6: ఏపీకి అంతర్జాతీయ పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడలో బుధవారం ఉదయం అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ ఏసీ తయారీ యూనిట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు సంస్థ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ తో కలిసి మంత్రి లోకేష్ క్యారియర్ ఏసీ తయారీ పరిశ్రమకు భూమిపూజ చేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. దేశంలో క్యారియర్ సంస్థ కార్యకలాపాలు ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నాయి. హర్యానాలోని గుర్ గ్రామ్ లో తయారీ యూనిట్, హైదరాబాద్ లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఈ సంస్థ కలిగి ఉంది. ఏసీ తయారీరంగంలో పేరుగాంచిన క్యారియర్ గ్లోబల్.. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో అత్యాధునిక తయారీ యూనిట్ ను స్థాపించనుంది. ఈ ప్లాంట్ హెచ్ వీ ఏసీ(ఎవాజ), సంబంధిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడమే కాకుండా.. కార్యకలాపాల సామర్థ్యాన్ని, విస్తృతిని పెంచనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 39 ఎకరాలను ప్రజాప్రభుత్వం కేటాయించింది.

ఈ కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్గెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్(క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'తెలుగు గళం' కథనానికి అదిరిపోయే స్పందన

# రేగొండలో దాహార్తి తీరుస్తున్న చలివేంద్రాలు







**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**

రేగొండ మండల కేంద్రంలో ప్రజల దాహార్తిని తీర్చాల్సిన చలివేంద్రాల దుస్థితిపై 'తెలుగు గళం' దినపత్రికలో వచ్చిన కథనం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఎండలు ముదురుతున్న తరుణంలో చలివేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయని, కుండల్లో చుక్క నీరు లేక ప్రయాణికులు అల్లాడుతున్నారని "చలివేంద్రం ఉందా.. చనిపోయిందా? రేగొండలో ప్రయాణికుల దాహార్తి" అనే శీర్షికతో వెలువడిన వార్తకు రేగొండ గ్రామ పంచాయతీ పాలకవర్గం తక్షణమే స్పందించింది.పత్రికా కథనం ప్రచురితమైన కొద్ది గంటల్లోనే అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ, రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లు, ఇతర ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాల వద్దకు పంచాయతీ సిబ్బంది ద్వారా నీటిని సరఫరా చేయించారు. ఖాళీగా దర్శనమిస్తున్న కుండలను శుభ్రం చేసి, పైపుల ద్వారా మంచినీటిని నింపి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. నీటి సౌకర్యం పునరుద్ధరించబడటంతో ప్రయాణికులు, పాదచారులు, స్థానిక వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ.. చలివేంద్రాలు ఉన్నా నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, 'తెలుగు గళం' పత్రిక మా సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్న పత్రికా యాజమాన్యానికి, తక్షణమే స్పందించి నీటిని నింపిన రేగొండ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై వేసవి కాలం ముగిసే వరకు ప్రతిరోజూ చలివేంద్రాలను పర్యవేక్షించి, నిరంతరం మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతు సంగ్రామ సదస్సుకు బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా**

వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ని రైతుల తరుపున ప్రశ్నించే సదస్సు,రైతులు ప్రశ్నించే సదస్సు రైతు సంగ్రామ సదస్సుకు డోర్నకల్ నియోజకవర్గం మాజీ మంత్రి డి ఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల నుండి, రాంపురం గ్రామం నుండి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి బయలుదేరిన కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపెల్లి రవి గౌడ్,బిఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల నాగి రెడ్డి, పార్టీ అధ్యక్షులు బందు పర్శరాములు, రాంపెల్లి చిన్న వెంకన్న గౌడ్, దోమల సత్తయ్య,ఈరగని లింగయ్య గౌడ్, రమేష్ గౌడ్, పోడేటి సతీష్ గౌడ్, పాల్వాయి ఇద్దయ్య, ఎడ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# బస్సులో బంగారం పర్సు మిస్సింగ్

- దొరికిన వారు తిరిగి ఇవ్వాలని బాధితురాలి విజ్ఞప్తి



**తెలుగు గళం న్యూస్, జఫర్గఢ్--మే 06**

స్టేషన్ ఘనపూర్ నుండి హిమ్మత్ నగర్ గ్రామానికి వెళ్తున్న వరంగల్-1 డిపో బస్సులో బంగారం ఉన్న పర్సు మిస్సింగ్ అయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. హైదరాబాద్ నుండి తమ్మడపల్లి జి గ్రామానికి వివాహ కార్యక్రమానికి వెళ్తున్న ముహమ్మద్ సైదాబీ, సాహెబ్ హుస్సేన్ దంపతులు ఈ ఘటనకు గురయ్యారు.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, స్టేషన్ ఘనపూర్ నుండి జఫర్గఢ్ వరకు ప్రయాణం చేస్తూ టికెట్ తీసుకునే సమయంలో పర్సులో నుంచి కొంత నగదు తీసి, పర్సును పక్కన పెట్టి మరిచిపోయింది.అనంతరం జఫర్గఢ్ వద్ద దిగిన తర్వాత తమ్మడపల్లి జి గ్రామానికి చేరుకుని చూసే సరికి పర్సు కనిపించకపోవడంతో ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది.వెంటనే తిరిగి జఫర్గఢ్‌కు చేరుకుని బస్సును వెతికినా, అప్పటికే ఆ బస్సు హిమ్మత్ నగర్ నుండి తిరిగి హన్మకొండకు వెళ్లిపోయినట్లు తెలిసింది.ఆ పర్సులో సుమారు 2 తులాల నల్లపూసల బంగారం గొలుసు మరియు రూ. 3,000 నగదు ఉన్నట్లు బాధితురాలు తెలిపింది.ఈ ఘటనపై సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి బస్సు సిబ్బంది, ప్రయాణికుల వివరాలు సేకరిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.పెళ్లి కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరగడంతో బాధితురాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, తన పర్సు దొరికిన వారు మానవతా దృక్పథంతో స్పందించి తిరిగి అందజేయాలని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేసింది.

# మహిళపై అసభ్య ప్రవర్తన, కులదూషణ

### నలుగురిపై కేసు నమోదు చేసిన రేగొండ పోలీసులు




**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**

రేగొండ మండల పరిధిలోని గుడ్డెప్పల్లి గ్రామంలో ఒక మహిళపై అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఆమె కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించిన ఘటనపై రేగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు అందించిన ఫిర్యాదు ప్రకారం.. అదే గ్రామానికి చెందిన బైకాని విజేందర్ గత కొంతకాలంగా సదరు మహిళను పెళ్లి చేసుకోవాలని వేధిస్తూ, ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవాడు.ఈ క్రమంలో బాధితురాలికి ఇటీవల వేరే ప్రాంతంలో వివాహ సంబంధం కుదిరింది.అయితే,ఆమె పెళ్లిని చెడగొట్టాలనే దురుద్దేశంతో విజేందర్ పెళ్లి కుదిరిన వారికి తప్పుడు సమాచారం అందించి సంబంధాన్ని చెడగొట్టే ప్రయత్నం చేశాడు.ఈ విషయంపై నిలదీసేందుకు బాధితురాలి తల్లిదండ్రులు విజేందర్ ఇంటికి వెళ్లగా, అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విజేందర్‌తో పాటు అతని కుటుంబ సభ్యులైన మల్లయ్య, కేతమ్మ, రాజేందర్ కలిసి బాధితురాలి తల్లిదండ్రులను కులం పేరుతో కించపరుస్తూ,అత్యంత అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.బాధితురాలి ఫిర్యాదును స్వీకరించిన రేగొండ పోలీసులు బైకాని విజేందర్ సహా నలుగురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై డి.సుధాకర్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## విద్యుత్ భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను నివారిద్దాం -డిఈ బి.సారయ్య



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, మే 6**

విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా ఘనపూర్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఈ బి.సారయ్య అధ్యక్షత వహించగా, అధికారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఈ బి.సారయ్య మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు సిబ్బంది, వినియోగదారులు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరానికి మించి వృథా చేయకుండా పొదుపు పాటించాలని చెప్పారు.రైతులు బోరుబావుల వద్ద ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించి కెపాసిటర్లను అమర్చుకోవాలని, మోటార్ల వద్ద ఇనుప డబ్బాల బదులుగా ప్లాస్టిక్ బాక్సులను ఉపయోగించడం ద్వారా తడివాతావరణంలో ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.ఇంటి నిర్మాణాల సమయంలో నాణ్యమైన విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలని, అత్యవసర పరిస్థితుల్లో స్వయంగా మరమ్మతులు చేయకుండా సంబంధిత సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు.విద్యుత్ సిబ్బంది ఎల్‌సీ యాప్ ద్వారా లైన్ క్లియర్ తీసుకుని పనులు చేయాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.వినియోగదారులు అత్యవసర పరిస్థితుల్లో 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని, ఫోన్‌పే, గూగుల్ పే, అమెజాన్ పే, టీ-వాలెట్ వంటి డిజిటల్ పద్ధతుల ద్వారా ఇంటి వద్ద నుంచే చెల్లించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ పి.రణధీర్ రెడ్డి, శ్రీధర్, ఏఏఓ రవీందర్, చంద్రశేఖర్, ఏఈలు శ్వేత, రవీందర్, పి.శంకర్, బి.సురేష్, ఏ.రణధీర్ రావు, శివకుమార్, రాకేష్, సబ్ ఇంజినీర్లు వినీత్ రెడ్డి, రాంబాబు, రామకృష్ణ, జేఏఓ నర్సింహా రెడ్డి, వీరస్వామి, దేవరాజు, రాజ్‌కుమార్, లక్ష్మణ్, వెంకటేష్, రమణాచారి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో పదవుల పండగ..

### 18 మందికి కార్పొరేషన్ చైర్మన్లుగా నియామకం..



**తెలుగు గళం న్యూస్,:**

తెలంగాణలో నామినేటెడ్ పదవుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పాలనలో సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పించే దిశగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ 2026, మే 06న 18 కీలక కార్పొరేషన్లకు చైర్మన్లను, 11 వైస్ చైర్మన్లను ఖరారు చేశారు. విద్యా మరియు భాషా విభాగానికి సంబంధించి తెలుగు అకాడెమీ చైర్మన్‌గా ప్రొ. వెంకటనారాయణ నియమితులయ్యారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. కమ్మ కార్పొరేషన్ బాధ్యతలను బండి రమేష్ (చైర్మన్), పరుచూరి మురళి (వైస్ చైర్మన్) చేపట్టగా.. వెలమ కార్పోరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగ్ రావు ఎంపికయ్యారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సారథులుగా బస్వరాజు శ్రీనివాస్, పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్‌లు వ్యవహరిస్తారు.

బీసీ కుల వృత్తుల బలోపేతానికి సంబంధించి యాదవ సహకార సంస్థకు ఎం. రఘునాథ్ యాదవ్ (చైర్మన్), గజ్జి భాస్కర్ యాదవ్ (వైస్ చైర్మన్).. గౌడ సహకార సంస్థకు మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్ (చైర్మన్), కేసం నాగరాజు గౌడ్ (వైస్ చైర్మన్) నియమితులయ్యారు. మున్నూరుకాపు సహకార సంస్థకు బొమ్మ శ్రీరామ్, అల్లం భాస్కర్లు చైర్మన్, వైస్ చైర్మన్లుగా బాధ్యతలు తీసుకోనున్నారు. చేనేత అభివృద్ధి సంస్థ (టాజూ) బాధ్యతలను దూడెం వెంకట్ రమణ, జక్కని అనితలకు అప్పగించగా.. పద్మశాలీ కార్పోరేషన్ చైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్ ఎంపికయ్యారు.

మరికొన్ని కీలక నియామకాల్లో వడ్డెర సహకార సంస్థకు గుంజా రేణుక నారాయణ మరియు బత్తుల వెంకటేష్, రజక సహకార సంస్థకు డాక్టర్ దాసరిరాజు అజయ్ కుమార్ మరియు బంగారు బాబు, మేర సహకార సంస్థకు సంగ వెంకటరాజం మరియు ఎం. లక్ష్మీ నారాయణలు ఎంపికయ్యారు. వాల్మీకి బోయ సంస్థకు గట్టు తిమ్మప్ప, బోయ నాగేష్‌లు.. పెరిక సహకార సంస్థకు దొంగరి వెంకటేశ్వర్లు, బుడగం శ్రీనివాస్‌లు నాయకత్వం వహించనున్నారు.పశుసంవర్ధక రంగానికి సంబంధించి గొర్రెలు, మేకల అభివృద్ధి ఫెడరేషన్ చైర్‌పర్సన్‌గా కొల్లె సరిత, లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ చైర్మన్‌గా చరణ్ కౌశిక్ యాదవ్‌లను ప్రభుత్వం నియమించింది. భట్టరాజ కోఆపరేటివ్ ఫెడరేషన్ బాధ్యతలను సీహెచ్. బాల్ రాజుకు అప్పగించారు. చివరగా.. తెలంగాణ గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్‌గా సూదిని రామిరెడ్డి నియమితులు కాగా, అందులో సభ్యులుగా కృష్ణ కుమార్ నాగులూరి, బూస వేణుగోపాల్ యాదవ్‌లు బాధ్యతలు నిర్వహించనున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

భూపాలపల్లి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇళ్ల నిర్మాణాల వేగం పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఇప్పటికే మంజూరు పత్రాలు అందుకుని పునాది దశలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు.నిర్మాణ ప్రక్రియలో ఆన్‌లైన్ సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, నిధుల కొరత లేకుండా మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ముఖ్యంగా పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను వంద శాతం పూర్తి చేయాలని, కాంట్రాక్టర్ల ద్వారా నిర్మిస్తున్న ఇళ్లను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నిర్మాణాల పురోగతిని సమీక్షించాలని స్పష్టం చేశారు.పేదల సొంతింటి కల సాకారమయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్,హౌసింగ్ ఏఈ శ్రీకాంత్,అన్ని మండలాల ఎంపీడీవోలు,గృహ నిర్మాణ శాఖ ఏఈలు పాల్గొన్నారు.







# భూ భారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## :జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో భూ భారతి,సాదా బైనామా,బల్క్ భూ సమస్యలపై అన్ని మండలాల తహసీల్దార్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి కింద అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఎక్కడా జాప్యం జరగకుండా పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు. ముఖ్యంగా సాదాబైనామాల ప్రక్రియను వేగవంతం చేయాలని, సంబంధిత దరఖాస్తుదారులకు ముందస్తుగా నోటీసులు అందించి ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని పలు మండలాల్లో ఏళ్లుగా నానుతున్న బల్క్ ల్యాండ్ సమస్యలపై తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో భూములను స్వయంగా పరిశీలించి, భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా, పెండింగ్ దరఖాస్తులన్నింటినీ నిర్ణీత గడువులోగా క్లియర్ చేయాలని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ బాలకృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతురాలికి నివాళి

## : మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**తెలుగు గళం న్యూస్ అయినవోలు/మే 6**

హన్మకొండ జిల్లా:అయినవోలు మండల కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గడ్డం భాగ్యమ్మ పార్థివదేహానికి ప్రముఖులు నివాళు లర్పించారు. మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ గడ్డం వంశీ, ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్ తదితరులు భాగ్యమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిగాల సమ్మయ్య,బుర్ర రాజశేఖర్, గడ్డం రమేష్,గడ్డం మురళి,గడ్డం నారాయణ,రాజు తదితరులు పాల్గొన్నారు. అయినవోలు గ్రామానికి చెందిన భాగ్యమ్మ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మాయిశ్చర్ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి గణపురం**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, నిబంధనల మేరకు మాయిశ్చర్ శాతం ఉన్న ధాన్యాన్ని వెనువెంటనే సేకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన గణపురం మండలం లక్ష్మరెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యం నాణ్యతను ఆయన స్వయంగా మాయిశ్చర్ మీటర్ ద్వారా పరీక్షించారు. ధాన్యంలో తేమ శాతం మద్దతు ధర ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లయితే,ఎటువంటి జాప్యం లేకుండా కొనుగోలు చేసి వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు రవాణా చేయాలని స్పష్టం చేశారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన సమయం, తేమ శాతం వివరాలను పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత లేకుండా తగిన సంఖ్యలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని, తద్వారా లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం రవాణాలో లారీల కొరత రాకుండా ముందస్తుగా తగినన్ని వాహనాలను అందుబాటులో ఉంచాలని రవాణా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత వ్యవసాయ అధికారులు వెంటనే ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ రైతు సంగ్రామ సదస్సుకు తరలి వెళ్లిన వడ్లకొండ,కల్లెడ బిఆర్ఎస్ నాయకులు







**తెలుగు గళం న్యూస్,పర్వతగిరి /మే 7**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం కల్లెడలో జెండా ఊపి బస్సును మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించినారు వడ్లకొండలో సర్పంచ్ డెక్క సునీత – కుమారస్వామి జెండా ఊపి బస్సు ను ప్రారంభించినారు. పర్వతగిరి మండలం నుంచి పెద్ద ఎత్తున నాయకులు తరలివెళ్లినారు. మాజీ వైస్ ఎంపీపీ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చేస్తున్న ధమనకాండకు నిరసనగా నేడు కేటీఆర్ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహిస్తున్న రైతు సంగ్రామ సదస్సుకు పర్వతగిరి మండలం నుండి భారీ ఎత్తున తరలి వెళ్లారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని రైతులపై దమనకాండ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలనీ రైతులకు పిలుపునిచ్చారు. రాబందుల రాజ్యం పోయి.. రైతు రాజ్యం రావాలని... అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండగ్రామపంచాయతీ సర్పంచ్ డెక్క సునీత – కుమారస్వామి, వడ్లకొండ మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్, అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి సదస్సుకు భారీ ఎత్తున బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు,ఉప సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,మాజీ ఎంపీపీలు తాజా మరియు మాజీ వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉప అధ్యక్షులు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రవాణాలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

## : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

భూపాలపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రవాణా పరంగా ఎలాంటి జాప్యం జరగకూడదని, క్షేత్రస్థాయిలో లారీల కొరత లేకుండా చూడటంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను హెచ్చరించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో పౌర సరఫరాలు, రెవెన్యూ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాగితాల మీద లారీలు అందుబాటులో ఉన్నాయని లెక్కలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్లు,రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, లారీలు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏ కేంద్రంలో ఎన్ని లారీలు అందుబాటులో ఉన్నాయో స్పష్టమైన నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించడంలో విఫలమవుతున్నారని, తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టెండర్ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలను సమకూర్చాలని, దీనిపై సహకార, డీఆర్డీఓ అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో జాప్యం జరగకుండా తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేయాలని, ప్రతి మిల్లు వద్ద పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పౌర సరఫరాల సంస్థ డీఎంను ఆదేశించారు. ప్రతిరోజూ ధాన్యం సేకరణ మరియు రవాణాపై తనకు నివేదికలు అందించాలని, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, రవాణా అధికారి సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, డీఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబూరావు, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

## :జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మహాదేవపూర్**

జిల్లాలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి ఇబ్బందుల్లో ఉన్న రైతులకు భరోసా కల్పిస్తూ, ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. బుధవారం ఆయన మహాదేవపూర్ మండలంలోని మహాదేవపూర్, సూరారం గ్రామాలలో పర్యటించి, అక్కడి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యం పరిస్థితిని స్వయంగా చూసిన కలెక్టర్, రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాటారంలోని అన్నపూర్ణ పారబాయిల్డ్ రైస్ మిల్లుకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, రవాణా,దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, మిల్లుల వద్ద పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా,కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. రవాణా కోసం లారీలను నిరంతరం అందుబాటులో ఉంచాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, ఎంపీడీఓ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంకెనలో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ శంకుస్థాపన



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి పలిమేల**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి బుధవారం అత్యంత వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. పంకెన గ్రామ శివారులోని లెంకలగడ్డ వెళ్లే ప్రధాన రహదారి పక్కన గల విశాలమైన ప్రాంతంలో గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం, ఉప సర్పంచ్ మేకల రాజక్క, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. తొలుత శంకు శిలకు పాలభిషేకం నిర్వహించి, అనంతరం భక్తులు హనుమాన్ జెండాతో "జై శ్రీరామ్" అంటూ నామస్మరణ చేస్తూ ఆలయ గర్భగుడి స్థలం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గర్భగుడి నిర్మాణ స్థలంలో నవరత్నాలు, పంచలోహాలు, వివిధ రకాల ధాన్యాలను ఉంచి యంత్ర స్థాపనతో పాటు శంకుస్థాపన మహోత్సవాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు,మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు మంగళ హారతులు పట్టి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శంకుస్థాపన అనంతరం ప్రత్యేక యాగం నిర్వహించి, భక్తులందరికీ అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పంకెన గ్రామంలో నిర్మిస్తున్న మొట్టమొదటి ఆలయం ఇదేనని, ఇది గ్రామ ప్రజలందరికీ శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తుల, దాతల ఆర్థిక సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని వారు వెల్లడించారు. ఈ ఆలయంలో సీతారాముల విగ్రహాలతో పాటు హనుమాన్ విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం స్థలాన్ని దానం చేసిన గ్రామస్తులు బొచ్చు సమ్మయ్యకు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీతారాముల అనుగ్రహంతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో బ్రహ్మశ్రీ కాగితపు గణేశ్వరాచార్యులు, కాగితపు ముక్తేశ్వరాచార్యులు, ముప్పిడోజు రాజేశ్వరాచార్యులు, పత్తిపాక శశి శర్మ, రాళ్ళబండి రామాచార్యాలు, అనంతోజు ఉదయచార్యులు తదితర పురోహితులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



# ప్రజాదరణ చూసి ఓర్వలేక పోతున్న కాంగ్రెస్ నేతలు

- రైతు సంగ్రామ సదస్సు విజయవంతం
- కేటీఆర్‌పై వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 6**

వరంగల్ జిల్లా:"రైతు ద్రోహి రేవంత్ పాలనపై పోరాటాల గడ్డ ఓరుగల్లు నుండే మొదలైన సంగ్రామం విజయవంతమైంది"అని పర్వతగిరి మాజీ వైస్ ఎంపీపీ,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎడ్ల బండిపై వరంగల్ రైతు సంగ్రామ సదస్సుకు చేరుకున్నారని గుర్తుచేశారు.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ...అష్టకష్టాల్లో ఉన్న అన్నదాతల ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు వరంగల్‌లో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సును పర్వతగిరి రైతాంగం,నాయకులు విజయవంతం చేశారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా రైతన్నలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు."2 లక్షల రుణమాఫీ, రైతుబంధు పెంపు, బోనస్ హామీలతో రైతులను కాంగ్రెస్ మోసం చేసింది.రైతు డిక్లరేషన్ మాయమాటలను ప్రొజెక్టర్ ద్వారా రైతులకు కేటీఆర్ కళ్లకు కట్టినట్లు చూపించారు.అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా విద్యుత్, నీటి సమస్యలతో రైతులను క్షోభపెడుతోంది"అని కేటీఆర్ వ్యాఖ్యలను ప్రస్తావించారు.రైతు జనసంద్రాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఖండించారు."మా బీఆర్ఎస్ హయాంలో రైతునురాజును చేశాం. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ రైతుల కోసం ఏం చేస్తుందో రైతాంగం గమనిస్తోంది.రాబోయే రోజుల్లో కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది"అని అన్నారు.

---

# అశోక్ నగర్ గ్రామంలో కాకతీయుల నాటి
# చారిత్రాత్మక శివాలయం కూల్చివేత

- ఆలయాన్ని పరిశీలించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆలయా విధ్వంసం పైన విచారణ చేపట్టాలి



**తెలుగు గళం న్యూస్ నర్సంపేట / అశోక్ నగర్ మే 6**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఉన్న కాకతీలు నాటి చారిత్ర శివాలయం రాత్రికి రాత్రి కూల్చివేత చేయటం జరిగింది. చారిత్రక ఆలయాన్ని విధ్వంసం చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలీ ఆలయ కూల్చివేతపైన ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నవి ప్రజల మనోభావాలు దెబ్బతినేవిధంగా ఆలయ విధ్వంసం జరిగింది చరిత్రహీనులు మాత్రమే ఈ లాంటి పనులు చేస్తారు.

కాకతీయుల చరిత్ర పైన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నది కాకతీయుల కళాతోరణాన్ని తొలగించాలని ముఖ్యమంత్రి ప్రయత్నం చేశారు నేడు కాకతీయులు కట్టిన చారిత్రక ఆలయాన్ని తొలగించారు.అభివృద్ధి పేరుతో చారిత్రక ఆలయాన్ని విధ్వంసం చేయడం అవివేకం కాకతీయుల చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రాంతానికి వేల సంవత్సర చారిత్రక గుర్తింపును ఇచ్చింది. పాకాల సరస్సు కలిగిన చారిత్రక ప్రాంతంలో ఆలయాన్ని ఈరోజు విద్వంసం చేశారు. 1213 సంవత్సరంలో నిర్మించిన పురాతనమైన కాకతీయ కళ సంపద కలిగిన ఆలయాన్ని కూల్చి వేస్తుంటే ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారు ఏం చేస్తున్నారు.

ఈ ఆలయాన్ని అనేక ప్రభుత్వాలు గుర్తించినవి గతంలో ఈ స్థలాన్ని అభివృద్ధి కోసం ఉపయోగించాలని ఉన్న చారిత్రక ఆలయం ఉన్నందున ఉపయోగించలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాంతంలో అనుమతులు ఇవ్వడానికి ఎలాంటి అధికారాలు లేవు. కాంట్రాక్టర్ లాభాల కోసం స్థానిక నాయకుల కమిషన్ల కోసం చరిత్ర కలిగిన ప్రాంతాన్ని విధ్వంసం చేయవద్దు అర్ధరాత్రి దొంగల వలె ఆల యాన్ని ఏం చేశారు దీనికి సంబంధించిన వారిని జైల్లో పెట్టాలి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారు వెంటనే దీనిపైన విచారణ చేపట్టాలి. మెడికల్ కళాశాల ను నిర్మించినప్పుడు నేను దాతల సహకారంతో స్థల సేకరణ చేసి అభివృద్ధి చేశాను మనసుంటే అనేక మార్గాలు ఉంటవి కానీ విధ్వంసమే వీళ్ళు మార్గంగా ఎంచుకున్నారు. ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారు దీన్ని చరిత్రను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే ఆలయ పునర్నిర్మాణం చేపట్టి ఈ ఆలయం నుండి ఖిల్లా వరంగల్ వరకు సోరంగా మార్గాలు ఉండేవని చరిత్ర చెబుతున్నది బాధ్యుల పైన తక్షణ చర్యలు తీసుకోవాలి వారిని జైల్లో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్, నియోజకవర్గ కోఆర్డినేటర్. పాల్గొన్నారు.



---

# అశోక్ నగర్‌లో కాకతీయుల నాటి పురాతన శివాలయం కూల్చివేత

- కలెక్టర్ తక్షణమే స్పందించాలి.డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తెలుగు గళం న్యూస్ నర్సంపేట / అశోక్ నగర్ మే 6**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఉన్న

కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడు నిర్మించిన, 700–800 ఏళ్ల చరిత్ర కలిగిన అశోక్ నగర్ మట్టి కోట శివాలయాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో కూల్చివేయడం హిందూ సమాజంపై జరిగిన దాడి. దీనిని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నారు. పురావస్తు శాఖ, దేవాదాయ శాఖ అధికారులారా, సిగ్గుందా. చారిత్రక సంపదను, హిందువుల మనోభావాలను కాపాడాల్సిన మీరు నిద్రపోతున్నారా ఒక పురాతన ఆలయాన్ని కాంట్రాక్టర్ కూల్చేస్తుంటే మీ కళ్ళు మూసుకుపోయాయా? మీ నిర్లక్ష్యం, చేతగానితనం వల్లనే ఈ రోజు మన వారసత్వ సంపద నేలమట్టం అయింది.

జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి

వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే సంఘటనా స్థలమైన అశోక్ నగర్ మట్టి కోటను స్వయంగా పరిశీలించి, హిందువుల మనోభావాలను గౌరవించి న్యాయం చేయాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఒక్క క్షణం కూడా ఆలస్యం చేస్తే ప్రజాగ్రహం చవిచూడక తప్పదు అని హెచ్చరించారు

డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అల్టిమేటం రెండు రోజుల గడువుఈ దుర్మార్గానికి కారణమైన కాంట్రాక్టర్ వెంటనే హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. కూల్చిన చోటే, అదే శిల్పకళతో శివాలయాన్ని పునర్నిర్మించాలి. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను వెంటనే మరో ప్రభుత్వ స్థలానికి మార్చాలని ఆలయ భూమిలో ఒక్క రాయి కూడా కదల్చడానికి విలులేదు అని అన్నారు,

ఆలయానికి చెందిన 14 ఎకరాల భూమి రికార్డులను ప్రభుత్వం వెంటనే సీజ్ చేసి, దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలి.



తీవ్ర హెచ్చరిక

రెండు రోజుల్లో మా డిమాండ్లు నెరవేర్చకపోతే, ఆ కాంట్రాక్టర్ ఇంటిని, ఈ అరాచకానికి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ నాయకుల ఇళ్లను బీజేపీ ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలతో ముట్టడిస్తాం. అభివృద్ధి పేరుతో హిందూ ఆలయాల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. అభివృద్ధి మాకు వద్దని కాదు. కానీ మా సంస్కృతిని, చరిత్రను, దేవాలయాలను కూల్చి చేసే అభివృద్ధి మాకు అవసరం లేదు. కలెక్టర్ వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు.

---

# పుష్కోస్ పాఠశాలపై
## ఈ ఏడాదైనా చర్యలు తీసుకోవాలి!
### బీజేపీ నేత కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/మే 6**

వరంగల్ జిల్లా:వర్ధన్నపేటలోని పుష్కోస్ పాఠశాలపై ఈ విద్యా సంవత్సరమైనా చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.వర్ధన్నపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు.

మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...

గత విద్యా సంవత్సరం పాఠశాలలో మత ప్రచారం చేస్తూ ఆధారాలతో సహా దొరికిపోయినా డీఈఓ, ఎంఈఓ చర్యలు తీసుకోలేదు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వచ్చే విద్యా సంవత్సరంలో చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికైనా చర్యలు తీసుకొని మత ప్రచారాలు చేసే విద్యాసంస్థలను కట్టడి చేయాలి అని అన్నారు.ఇప్పటికే ఆ పాఠశాలపై జాతీయ మానవ హక్కుల సంఘానికి,స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. గతంలో కేంద్ర మానవ అభివృద్ధి శాఖ మంత్రికి ఇమెయిల్ ద్వారా ఫిర్యాదు చేయగా,వారు సానుకూలంగా స్పందించి కలెక్టర్‌ను విచారించాలని కోరారని చెప్పారు.

అధికారులందరూ ఏకమై పాఠశాలపై చర్యలు తీసుకోవాలి.లేదంటే మళ్లీ మానవ హక్కుల సంఘానికి వెళ్లి ఫిర్యాదు ముందుకు తీసుకెళ్తాం. అవసరమైతే పోరాటం చేస్తాం"అని మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

---

# జర్నలిస్ట్ టీవీ 5 విష్ణు కుటుంబాన్ని పరామర్శించిన
# మాజీ మంత్రి డిఎస్ రెడ్యానాయక్



**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.**

మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ టీవీ 5 రిపోర్టర్ గండి విష్ణు తల్లి, ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే రెడ్యానాయక్, మహబూబాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి రఘు,మాజీ సర్పంచ్ బోడ శీను, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఇందిరమ్మ నూతన
# గృహప్రవేశం

- నిరుపేదల సొంతింటి కల నిజం
- కల్లెడలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభం



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 6 వరంగల్ జిల్లా:**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్,హౌసింగ్ డీఈ,ఏఈ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులైన మాదారపు మంగమ్మ, జంపయ్య దంపతులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదల సొంతింటి కల నిజం చేయాలని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతంగా ముందుకు సాగుతోంది.రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తాం అని అన్నారు.

అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్,మాసాడి రాజేశ్వరరావు, జిల్లా కుమారస్వామి,కాంగ్రెస్ నాయకులు నీలం శ్రీనివాస్, వడ్లకొండ ప్రసాద్,ముదురకోళ్ల ప్రసాద్,నక్క వెంకటేష్,దాసరి సురేష్,దాసరి శ్రీను,జిల్లా ప్రవీణ్, కారోబార్ మధు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల పుండాకోరు ముచ్చట్లు మానుకో.... కేటీఆర్

- పదేళ్ళ రాష్ట్రాన్ని దోచుకున్నది మీరే: కేటీఆర్‌పై కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి స్ట్రాంగ్ కౌంటర్



**తెలుగు గళం న్యూస్ వరంగల్/మే6**

వరంగల్ జిల్లా:"పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు పదేళ్లు రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసిన కేసీఆర్, కేటీఆర్ కుటుంబం అందరూ తమలాగే దోచుకుంటారనుకోవడం భ్రమ"అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మండిపడ్డారు.వరంగల్‌లో జరిగిన రైతు సంగ్రామ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు."రైతులపై కపట ప్రేమ వలకబోస్తూ పదేళ్లు పబ్బం గడుపుకున్న బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు సియంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది"అని విమర్శించారు."యూరియా కొరత, కరెంటు కోతలు అని పచ్చి అబద్ధాలు చెబుతున్న కేటీఆర్‌కు కల్లాల్లో ఉన్న మొక్కజొన్నలు, వడ్ల రాశులు కనబడటం లేదా? లేక నీ ఫాంహౌస్‌లో పండించి పంపించావా?"అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారం పోయాకే తెలంగాణలో రైతులు అత్యధిక పంట పండిస్తున్నారని తెలిపారు.

"సొంత చెల్లిని కుటుంబం నుంచి వెలివేస్తే ఆమే తెలంగాణను తండ్రి, కొడుకు, బావ ముంచారని ఆరోపిస్తుంటే సమాధానం చెప్పలేక వరంగల్‌కు వచ్చి రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని, వరంగల్ జిల్లా మంత్రులను అంటే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. కేటీఆర్ నాలుక చీరేస్తారు"అని హెచ్చరించారు.

"ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి.అబద్ధాలు, పుండాకోరు ముచ్చట్లు మానుకోవాలి.లేదంటే ప్రజలే గట్టి సమాధానం చెబుతారు"అని అనిల్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి

**నర్సింహులపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**



**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.**

జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, స్టేషన్ పరిసరాలు, రికార్డులు మరియు విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న సిబ్బంది వివరాలు తెలుసుకొని, ప్రతి పోలీస్ సిబ్బంది విధి సమయాల్లో తప్పనిసరిగా స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని, ప్రజలకు ఎప్పుడూ సులభంగా చేరుకునే విధంగా సేవలు అందించాలని సూచించారు,అదేవిధంగా పెండింగ్ కేసులపై వేగవంతమైన చర్యలు తీసుకుని విచారణను నాణ్యతతో పూర్తి చేయాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. బీట్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేస్తూ గ్రామాల్లో నేర నివారణ చర్యలను బలోపేతం చేయాలని, సీసీటీవీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను శుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచడంతో పాటు మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.ఈ సందర్శన సమయంలో ఎస్సై బి. వెంకన్న, మరియు స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.

# అధికారం శాశ్వతం కాదు... మంచి పేరు శాశ్వతం



- ప్రజల మధ్య ఉంటేనే నిజమైన ప్రజాసేవ
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైంది
- రాష్ట్రానికి రావాల్సిన హక్కుల నిధుల సాధనపై నిరంతరం కృషి చేస్తున్నాం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో పెండింగ్ నిధుల విడుదల
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**తెలుగు గళం న్యూస్ హన్మకొండ మే06**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కీలక వ్యాఖ్యలు చేశారు.చారిత్రక ప్రాధాన్యత కలిగిన వరంగల్ నగరాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యమైందని, ఇందుకు అవసరమైన నిధులు కూడా మంజూరయ్యాయని స్పష్టం చేశారు.నగరాభివృద్ధిలో భాగంగా ఎయిర్‌పోర్ట్, కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. శానిటేషన్, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై జిడబ్ల్యుఎంసి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పిస్తున్నారని చెప్పారు.మంచి పరిపాలన, మంచిమాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.అధికారం శాశ్వతం కాదు, కానీ మంచి పేరు మాత్రం ఎప్పటికీ నిలిచిపోతుంది" అని ఎంపీ డా. కడియం కావ్య వ్యాఖ్యానించారు.వరంగల్ నగరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొంటూ, ప్రసిద్ధ వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన మరిన్ని నిధులు, ప్రాజెక్టుల కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కుల నిధులను సాధించడంలో కేంద్రాన్ని పదేపదే కోరుతున్నామని చెప్పారు.గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో అమలు దిశగా తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేటర్లు ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రజాసేవ చేయడానికి అధికారమే ఒక్కటే మార్గం కాదని, ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి డివిజన్‌లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలని కార్పొరేటర్లకు సూచించారు. రానున్న రోజుల్లో అందరికీ మంచి రాజకీయ భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్, జిడబ్ల్యుఎంసి ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కార్పొరేటర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి మేయర్ కృషి ప్రశంసనీయం

**: వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



**తెలుగు గళం న్యూస్ హన్మకొండ మే06**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, సమావేశం ముగింపు సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధిలో మేయర్ గుండు సుధారాణి కృషి ప్రశంసనీయమని తెలిపారు. నగరంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు వంటి అంశాల్లో మేయర్ తీసుకుంటున్న చర్యలు ప్రజలకు మేలు చేస్తున్నాయని అన్నారు.తాను ఎంపీగా కూడా వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడం, స్మార్ట్ సిటీ, అమృత్ పథకాల అమలులో సహకారం అందించడం, డ్రైనేజ్, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కలిసి పనిచేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి కూడా ఎంపీకి ధన్యవాదాలు తెలియజేస్తూ, నగర అభివృద్ధికి సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# పిట్లం స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం



**తెలుగు గళం , ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 6:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బుధవారం నాడు పిట్లం స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ పంచాయతీ సెక్రెటరీ బలరాం వార్డ్ మెంబర్లు పాల్గొని, నూతనంగా ఎన్నికైన సంఘ నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి స్వర్ణకార సంఘం సేవలు మరింత విస్తరించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం సంతోషకర వాతావరణంలో ముగిసింది.

# యుద్ధం సాకుతో పేదలను దోచుకుంటున్న బీజేపీ: సిపిఐ నిరసన



**తెలుగు గళం , రాజేంద్రనగర్:** పెట్రోల్, డీజిల్ కొరతతో పాటు గ్యాస్ ధరల పెరుగుదలను నిరసిస్తూ రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని బుద్వేల్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు మరియు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యుద్ధం పేరుతో సామాన్య ప్రజలను దోచుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో పంటల కోత సమయంలో డీజిల్ దొరకక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాలకులు కొరత లేదని ప్రకటిస్తున్నా ఆచరణలో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే వాణిజ్య సిలిండర్ ధరను భారీగా పెంచి రూ. 3100కు చేర్చారని, ఇప్పుడు గృహ అవసరాల గ్యాస్‌తో పాటు పెట్రోల్, డీజిల్ ధరలను కూడా పెంచేందుకు ఆయిల్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని, దీనివల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడిపై మోయలేని భారం పడుతుందని హెచ్చరించారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలను మోదీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం వల్లే ముడి చమురు ధరలు పెరిగాయని, దేశంలో సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్న ప్రభుత్వం బంకుల వద్ద ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి ఎందుకు కల్పించిందని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ. రియాజ్, జే. ఆనంద్ గౌడ్, విజయ ఆనంద్ గౌడ్, మునేశ్వరి, సయ్యద్ కాజా మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# గిరిజన బిడ్డకు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి



- మేఘావత్ రవీందర్ నాయక్‌కు బంజారా సంఘం ఘన సన్మానం

**తెలుగు గళం , ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే6:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా గిరిజన బిడ్డను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియమించడం విశేషంగా నిలిచింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మేఘావత్ రవీందర్ నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా పిట్లం మండలంలో బంజారా సోదరులు నూతన అధ్యక్షుడు మేఘావత్ రవీందర్ నాయక్‌ను షాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నియామకంపై బంజారా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, గిరిజన సమాజానికి ఇది గర్వకారణమని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ పదవి దక్కినందుకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు తోటకు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జునకు బంజారా నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బంజారా సంఘ సభ్యులు పాల్గొన్నారు.


## నేడు కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్న నేదురుమల్లి



ఉమ్మడి నెల్లూరు వాకడు (తెలుగు గళం ):- నేడు అనగా 07-05-2026వతేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వాకడు పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్ లకు ,నేదురుమల్లి కుటుంభం అభిమానులకు అందుబాటులో ఉండనున్నారు అని వాకడువైస్సార్ కాంగ్రెస్ కార్యాలయం నుండి ప్రకటనలో తెలిపారు.

## పనుల్లో జాప్యం అస్సలు వద్దు..!

### సమన్వయంతో ముందుకెళ్లాలి -- శేరిలింగంపల్లి జోనల్ సమీక్ష సమావేశంలో కమిషనర్ ఆదేశాలు




శేరిలింగంపల్లి, మే 6:(తెలుగు గళం ): శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బుధవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జోనల్ పరిధిలోని అన్ని విభాగాల హెచ్‌వోడీలు (నూణం), ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జోనల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా విభాగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించిన కమిషనర్.. పౌర సేవల డెలివరీ వేగవంతం చేయడంతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ప్రతి విభాగం వార్షిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్ల మరమ్మతులు, నీటి నిల్వ సమస్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో చర్చించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు శుభవార్త చెప్పిన కేంద్రం



కొత్తపేట(తెలుగు గళం) మే 6: విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేయడం హర్షణీయం అన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం..ఏపి ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది 2026 జూన్ 1 నుండి విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను ఏర్పాటు చేస్తూ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని పాలూరి తెలిపారు. ఈజోన్ ను ఈస్ట్ కోస్ట్ ,సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ల నుంచి విభజించారు. గుంతకల్, గుంటూరు,విజయవాడ డివిజన్లు కొత్త జోన్ పరిధిలోకి వస్తాయని చెప్పారు...వాల్తేరు డివిజన్ విభజించి విశాఖ డివిజన్ గా మార్పు చేస్తున్నారు ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతూ రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక అభివృద్ధి కి దోహదపడుతుందని ఆరోపించారు..ఏపి ప్రజల విజజప్తి మన్నించి చారిత్రాత్మక గెజిట్ విడుదల చేసిన ప్రదానమంత్రి నరేంద్రమోదీ, రైల్వే శాఖామంత్రి అశ్వనీ వైష్ణవ్ కు పాలూరి ధన్యవాదాలు తెలిపారు.

## కండలేరు నుండి కృష్ణమ్మ పరవళ్లు



నెల్లూరు జిల్లా రాపూరు(తెలుగు గళం ) :-చెన్నై నగరం సహా తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, రాపూరు ప్రాంతాల ప్రజల త్రాగునీటి అవసరాలు, రైతులకు సాగునీటి సరఫరా కోసం కండలేరు జలాశయం నుంచి బుధవారం నీటి విడుదల ప్రారంభమైంది. నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని కండలేరు జలాశయం హెడ్ రెగ్యులేటర్ వద్ద వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్విచ్ ఆన్ చేసి 13 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ముందుగా జలాశయం వద్ద గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, సారె సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం జలాశయంలో 43 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. చెన్నై త్రాగునీటి కోసం 5 టీఎంసీలు. సాగు, పారిశ్రామిక అవసరాలకు 8 టీఎంసీలు (రబీ రెండో పంటతో పాటు తిరుపతి, కాళహస్తి, వెంకటగిరి ప్రాంతాలకు) రోజుకు 1400 క్యూసెక్కుల చొప్పున నీటిని కాలువలకు వదలనున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, రైతుల విన్నపాన్ని మన్నించి నీటిని విడుదల చేశామని పేర్కొన్నారు. రైతులు అడిగిన దానికంటే కొంత మేర తగ్గించి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని, అందువల్ల "ప్రతి నీటి బొట్టును ఎంతో విలువైనదిగా భావించి సద్వినియోగం చేసుకోవాలని" ఆయన కోరారు. సాగునీటి విషయంలో రైతులు అధికారులకు సహకరించాలని, వృథా కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, రాపూరు క్లస్టర్-4 ఇన్చార్జీ టీఎన్ ప్రసాద్ నాయుడు, రాపూరు పిఏసీఎస్ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, పార్టీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, షేక్ ముక్తియార్, పచ్చా నరేష్ నాయుడు, గుండపనేని మధునాయుడు, సమయం ప్రసాద్, కూకాటి పెంచలయ్య,తెలుగుదేశం పార్టీ రాపూరు మండలం ప్రధాన కార్యదర్శి పిల్లకదుపు నరేంద్ర యాదవ్, భాస్కర్, తెలుగు గంగ అధికారులు ఎస్ఈ సుబ్రహ్మణ్యం శర్మ, ఈఈ గజేంద్ర రెడ్డి,-ాజు అనిల్ బాబు, కూటమి నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కేసు నమోదు



రాజోలు (తెలుగు గళం )మే :6 ఒంటరిగా జీవిస్తున్న ఒక విశ్రాంతి జర్నలిస్టు కు చెందిన ఒక షాపును అర్ధరాత్రి దౌర్జన్యం ఆక్రమించిన వ్యక్తులపై రాజోలు పోలీసులు కేసు నమోదు చేశారు. అంబేద్కర కోనసీమ జిల్ల తాటిపాక లో ఈ ఘటన జరిగింది. కటికి రెడ్డి నాగ వెంకట శ్రీ రామారావు అనే రిటైర్డ్ జర్నలిస్టు కి చెందిన ఒక బిల్డింగ్ ను అదే గ్రామానికి చెందిన కటికి రెడ్డి సూర్య చంద్ర రావు అనే వ్యక్తి కొంత మంది తో కలిసి ఈ నెల 2 వ తేదీ రాత్రి సమయంలో తాళాలు పగలగొట్టి ఆక్రమించడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే వ్యక్తి 2024 లో కూడా రెండు షాపుల ను అర్ధరాత్రి దౌర్జన్యంగా ఆక్రమించినట్టు బాధితుడు అన్నారు. దీనిపై అప్పటి పోలీసులు స్పందించ క పోవడంతో రాజోలు కోర్టులో సి.ఆర్.ఎల్.ఏం. పి 478/2026 ఫైల్ చేశారు .దౌర్జన్యంగా ఆక్రమించిన వ్యక్తి పై చర్యలు తీసుకోకుండా అప్పటి ఎస్. ఐ. సి. ఐ ల తో పాటు హెడ్ కానిస్టేబుల్ పైన కేసు నమోదు చెయ్యాలని బాధితుడు కోర్టును ఆశ్రయించారు .దీనిపై రాజోలు మెజిస్ట్రేట్ కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసి జిల్లా ఎస్. పి ను దర్యాప్తు చేసి రిపోర్టు పంపమని కోర్టు ఆదేశించింది. ఇది ఇలా ఉండగా సదరు బిల్డింగ్ ను రెండేళ్ల క్రితం బ్యాంకు లావాదేవీలు లో భాగంగా జరిగిన కోర్టు దావాల్లో అమలాపురం జిల్లా కోర్టు తీర్పు లో భాగంగా బాధితుడికి అప్పజెప్పింది. కోర్టు అప్పజెప్పిన ఆస్తులు సైతం దౌర్జన్యంగా లాగేసికోవడం విశేషం.అదే వ్యక్తి మరో షాపును కూడా అక్రమించడంతో FIR నెంబరు 105 గా కేసు నమోదు చేసి ఎస్.ఐ మల్లికార్జున రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్ని వర్గాల వారు స్వీయ గణనలో పాల్గొనాలి




తెలుగు గళం : స్వీయ గణన చేసుకునేందుకు ఇంకా 4రోజులు మాత్రమేగడువు ఉన్నందున జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, ఐటీ రంగ నిపుణులు ఇతర అన్ని వర్గాల వారు స్వీయ గణనలో పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. జనగణన 'సంబంధించి స్వీయ గణన' మే 10 వరకు అవకాశం ఉందని, మొదటి దశలో భాగంగా నిర్వహించే 'గృహ లెక్కింపు మరియు గృహ పరిస్థితుల లెక్కింపు కోసం ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు.. జిల్లా ప్రజలు తమ ఇంటి మరియు కుటుంబ వివరాలను ప్రభుత్వ అధికారిక వెబ్ పోర్టల్ https://se.census.gov.in ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని, మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని తెలిపారు.

## గురువారం వాతావరణంలో మార్పులు పిడుగులతో కూడిన వర్షం.



అమరావతి,తెలుగు గళం మే 6: కర్ణాటక నుండి రాయలసీమ, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి విస్తరించి ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో గురువారం (07-05-26) శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, కూలీలు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు.

మరోవైపు అల్లూరి జిల్లా జికే వీధి మండలం, పోలవరం జిల్లా చింతూరు, గుర్తేడు మండలాల్లో(03) తీవ్రవడగాల్పులు, అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు, ఏలూరు జిల్లా వేలేరుపాడు, పోలవరం జిల్లా కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో(04) వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బుధవారం కర్నూలు(జి) తోవిలో 41.6°C, తిరుపతి(జి) వెంటగిరిలో 41.2°C, పోలవరం(జి) చింతూరులో 41°C,అనంతపురం(జి) సలకంచెరువులో 40.7°C, నంద్యాల(జి) జూపాడు బంగ్లాలో 40.6°C, ఏలూరు(జి) కుక్కునూరు, వైఎస్సార్ కడప(జి) ఎర్రగుంట్లలో 39.9°C, మార్కాపురం(జి) కంభం, ఎన్టీఆర్(జి) విజయవాడ తూర్పు, పల్నాడు(జి) దుర్గిలో 39.8°C గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.

## వెదురుపాకలో పోలేరమ్మతల్లి జాతర.. సందడి చేసిన దేవిశ్రీ ప్రసాద్!



తెలుగు గళం : తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో పోలేరమ్మతల్లి జాతర ఉత్సాహంగా జరిగింది. గ్రామదేవతకు ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలతో జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ జాతరలో పాల్గొని సందడి చేశారు. దేవిశ్రీ ప్రసాద్ తండ్రి, సినీ మాటల రచయిత జీ.సత్యమూర్తి స్వస్థలం వెదురుపాక కావడంతో.. ప్రతి సంవత్సరం జాతర సమయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి వచ్చి పూజల్లో పాల్గొంటుంటారు.


ఈ ఏడాది కూడా పోలేరమ్మతల్లి జాతరకు హాజరైన దేవిశ్రీ ప్రసాద్.. గ్రామస్తులతో కలిసి మెలిసి గడిపారు. జాతరలో భాగంగా నిర్వహించిన గరగ నృత్యంలో పాల్గొన్న ఆయన.. స్థానిక కళాకారులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేసి అందరినీ అలరించారు. దేవిశ్రీ రాకతో జాతర వేడుకలకు మరింత ఉత్సాహం నెలకొంది. గ్రామస్తులు, అభిమానులు ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించి సంతోషం వ్యక్తం చేశారు.

## హృదయ విదారక ఘటన.. తోపుడు బండిపై కుమారుడి శవాన్ని తీసుకెళ్లిన తండ్రి..



తెలుగు గళం : కరీంనగర్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని శంకరపట్నం మండలం పరిధిలో కేశవపట్నం గ్రామంలో తండ్రి తన కుమారుడి మృతదేహాన్ని తోపుడు బండిపై తీసుకెళ్లిన దృశ్యం స్థానికులను కలచివేసింది. యాకూబ్ అనే యువకుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తండ్రి వీరయ్య అతడిని చెప్పులు కుట్టే దుకాణం దగ్గరికి తీసుకువచ్చి అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, మార్గమధ్యంలోనే అతడు మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు గ్రామ పంచాయతీకి సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడంతో నిరాశ చెందిన తండ్రి తన కుమారుడి శవాన్ని తోపుడు బండిపై ఇంటికి తీసుకెళ్లాల్సి వచ్చింది. వరంగల్--కరీంనగర్ హైవే సమీపంలోనే ఇలాంటి ఘటన జరగడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. అత్యవసర సమయంలో కనీస సదుపాయాలు అందుబాటులో లేకపోవడం, అధికార యంత్రాంగం స్పందించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపాయాల కొరత కొనసాగుతోందనే విషయాన్ని మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది.

## కడప కేంద్రీయ విద్యాలయలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు..



కడపజిల్లా(తెలుగు గళం )మే06: కడపలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణప్రారంభం అయినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ మునీష్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రవేశాలు కేవలం కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు మాత్రమే కాకుండా,పదవ తరగతి ఉత్తీర్ణులైన స్టేట్ బోర్డ్ ఎస్ఎస్సి మరియు ఇతర నాన్-కేవి విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

దరఖాస్తుల జారీ మే 5 నుండి మే10,2026 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకుజరుగుతాయన్నారు. ఎంపీసీ, బైపిసి,ఎంబైపీసీ గ్రూపులు అందుబాటులో ఉండగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐను ఐచ్ఛిక అంశంగా ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు.కేంద్రీయ విద్యాలయలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాల వనరులు,వసతులు సిద్ధంగా ఉన్నాయన్నారు.ఇటీవల కొత్త నియామక ప్రక్రియ ద్వారా అర్హులైన పీజీటీ ఉపాధ్యాయులనునియమించడం జరిగిందని,తరగతులు ప్రారంభం నాటికి వారు విధుల్లో చేరబోతున్నారని, అదనపు ఫ్యాకల్టీ నియమకంతో బోధన మరింత మెరుగుగా ఉంటుందన్నారు.ఈ విద్యాలయంలో వార్షిక ఫీజు.10,000 లోపే ఉండడం, 100 శాతం డిజిటల్ క్లాస్‌రూమ్స్,ఆధునిక ప్రయోగశాలలు,అటల్ టింకరింగ్ ల్యాబ్, అనుభవజ్ఞులైనఉపాధ్యాయులతో కెరీర్ గైడెన్స్ వంటి అదనపు సదుపాయాల కల్పన ద్వారా విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందిస్తున్నామన్నారు.మొత్తం 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉండగా,సీట్ల కేటాయింపులో సీబీఎస్ఈ విద్యార్థులకు ప్రథమ ప్రాధాన్యతఇవ్వబడుతుందని,అనంతరం స్టేట్ బోర్డ్ విద్యార్థులకు అవకాశం కల్పిస్తారన్నారు.మరిన్ని వివరాల కోసం 7036156284 లేదా 08562-225661 నంబర్లను సంప్రదించవచ్చని,అలాగే పాఠశాల అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని ప్రిన్సిపాల్ మునీష్ మీనా ఆ ప్రకటనలో పేర్కొన్నారు..

## రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం: మంత్రి ఉత్తమ్

తెలుగు గళం : ధాన్యం కొనుగోళ్లపై రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు, దిగుబడిపై భారత రాష్ట్ర సమితి అసత్య ప్రచారం చేస్తోందన్నారు.అసెంబ్లీ, లోక్‌సభ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఆ పార్టీ నేతలకు కనువిప్పు కలగడం లేదని ఉత్తమ్ విమర్శించారు. తెలంగాణలో దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి, కొనుగోళ్లు జరిగాయని మంత్రి చెప్పారు. ఈ రబీ సీజన్‌లో 67 లక్షల ఎకరాల్లో... 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వచ్చిందన్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా... 8,575 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.2,310 కోట్లు చెల్లించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు రూ.21 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేందుకు 6,200 వాహనాల ఏర్పాటు చేశామన్నారు.

# సినిమా న్యూస్

# స్టార్‌డమ్ కోసం

## తప్పుడు నిర్ణయాలు తీసుకోను



తమిళ చిత్రం '96'లో త్రిష (జాను) చిన్నప్పటి పాత్రతో కుర్రకారు మనసు గెలుచుకున్న నటి గౌరి కిషన్. కేవలం ఆ ఒక్క సినిమాతోనే ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస ప్రాజెక్టులు చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో 'జాను' సినిమాలో సమంత చిన్నప్పటి వెర్షన్ పోషించి మెప్పించిన గౌరి, గతేడాది 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంతో ప్రేక్షకులను పలకరించింది. సినిమాల్లో నటిస్తూనే, వ్యక్తిగత జీవితంలో తనపై వచ్చే విమర్శలకు ధైర్యంగా సమాధానమిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న గౌరి తన కెరీర్ ఎదుగుదల, సినిమాల ఎంపిక గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "నాకు నచ్చని విషయాలకు కాదు అని చెప్పడానికి నేను ఎప్పుడూ వెనుకాడను. నా ప్రతి "కాదు" వెనుక ఒక బలమైన కారణం ఉంటుంది" అని ఆమె స్పష్టం చేసింది.

గౌరి తన అనుభవాన్ని వివరిస్తూ.. "ఒకసారి కేవలం డబ్బు ఆశ చూపి నాకు ఒక చిన్న పాత్రను ఆఫర్ చేశారు. ఆ డబ్బు తీసుకుంటే అప్పటికి బాగుండేదేమో కానీ, ఆ పాత్ర చేసినందుకు కలిగే పశ్చాత్తాపం నా జీవితాంతం ఉండిపోయేది. అందుకే ఆ సినిమాకు నిర్మొహమాటంగా 'నో' చెప్పాను. డబ్బు కంటే కూడా చేసే పాత్రకు విలువ ఉండాలని నేను నమ్ముతాను" అని చెప్పింది. స్టార్‌డమ్ కోసం తప్పుడు నిర్ణయాలు తీసుకోనని, తనకు నచ్చిన, తన కెరీర్‌కు ఉపయోగపడే ప్రాజెక్టులనే ఎంచుకుంటానని గౌరి పేర్కొంది. తాను ఎక్కడున్నా, ఎంతమందిలో ఉన్నా తన మనసులోని మాటను నిర్భయంగా బయటపెడతానని, తనను తక్కువ చేసి చూసే వారికి స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ చిన్నది నిరూపించింది. ప్రస్తుతం ఆమె చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 'ఎల్లమ్మ'లో బిగ్ ట్విస్ట్

జబర్దస్త్ కమెడియన్‌గా కెరీర్ ప్రారంభించి, తన మొదటి సినిమా 'బలగం'తో దర్శకుడిగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న వేణు యెల్దండి ఇప్పుడు తన రెండో ప్రాజెక్టుపై ఫుల్ ఫోకస్ పెట్టారు. తెలంగాణ మట్టి వాసనతో కూడిన ఎమోషనల్ కథలను తెరకెక్కించడంలో దిట్ట అనిపించుకున్న వేణు, తన తదుపరి చిత్రం 'ఎల్లమ్మ' కోసం ఒక భారీ స్కెచ్ వేశారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారుతోంది. ఈ సినిమాలో అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏంటంటే.. టాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ ఇందులో హీరోగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై అంచనాలను ఆకాశానికి తీసుకెళ్లాయి. అందులోనూ డిఎస్పీ ఇందులో ఒక పవర్‌ఫుల్ పర్శి పాత్రలో కనిపించబోతున్నాడు. వేణు మార్క్ ఎమోషన్స్, డిఎస్పీ ఎనర్జీ తోడైతే సినిమా రేంజ్ మరోలా ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే దానిపై గత కొద్ది రోజులుగా పెద్ద చర్చే నడిచింది.



మొదట సాయి పల్లవి, ఆ తర్వాత కీర్తి సురేష్, శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. కానీ, తాజా సమాచారం ప్రకారం.. మృణాల్ ఠాకూర్ ఈ క్రేజీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. వేణు చెప్పిన కథ తన పాత్రలోని డెప్త్ నచ్చడంతో మృణాల్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. దాదాపు మృణాల్ ఫైనల్ అయిపోయినట్లు సమాచారం. సీతారామం, హాయ్ నాన్న వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మృణాల్.. వేణు దర్శకత్వంలో ఎలా కనిపిస్తుందో చూడాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. మృణాల్ ఎంపికపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఈ కాంబినేషన్ చాలా ఫ్రెష్‌గా ఉంటుందని అంటుంటే, మరికొందరు మాత్రం ఈ జోడీ సెట్ అవుతుందా? అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా, తన మొదటి సినిమాతోనే సంచలనం సృష్టించిన వేణు, ఈసారి కూడా ఏదో ఒక మ్యాజిక్ చేస్తాడనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

# గెట్ రెడీ టైగర్స్

## 'గాడ్ ఆఫ్ వార్' వస్తున్నాడు



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో భారీ చిత్రం రాబోతుంది. ఇన్నాళ్లు ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారక ప్రకటన రాలేదు కానీ సోషల్ మీడియాలో క్రేజ్ ఓ రేంజ్ లో ఉంది. ఆ హైప్ ను మరింత పెంచుతూ ప్రాజెక్ట్‌కు సంబంధించి అనౌన్స్మెంట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేయాలని త్రివిక్రమ్ అండ్ టీమ్ భావిస్తోంది. దీని కోసం ఇప్పటికే సన్నాహాలు కూడా మొదలయ్యాయి. ఈ వీడియో ద్వారా సినిమా కాన్సెప్ట్‌ను లేదా ఎన్టీఆర్ లుక్‌ను పరిచయం చేసే అవకాశం ఉంది. అయితే ఈ వీడియో విడుదల అనేది పూర్తిగా విజువల్ ఎఫెక్ట్స్ హై స్టాండర్డ్ వాల్యూస్ తో రెడీ చేస్తున్నారట. ప్రస్తుతం ఈ వీడియోకు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మే 20వ తేదీ లోగా విఫెక్ట్స్ పనులు ఫినిష్ చేసుకుని క్వాలిటీ చెక్ చేసుకుని ఎన్టీఆర్ అండ్ త్రివిక్రమ్ నుండి గ్రీన్ సిగ్నల్ వస్తే బర్త్ డే కానుకగా రిలీజ్ చేయాలనీ భావిస్తున్నారు. ఒకవేళ ఏవైనా సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైతే మాత్రం అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తో సరిపెట్టే అవకాశం ఉంది. ఎన్టీఆర్ అభిమానులు మాత్రం తమ అభిమాన హీరో మరియు త్రివిక్రమ్ కాంబో నుంచి రాబోతున్న ఈ 'గాడ్ ఆఫ్ వార్' అప్‌డేట్ కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

# స్పిరిట్ రిలీజ్‌పై

## అదిరిపోయే అప్డేట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో 'స్పిరిట్' ఒకటి. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. గత కొద్ది రోజులుగా ఈ సినిమా వాయిదా పడినట్లు వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ నటిస్తున్న ఎస్వీసీ63 ఈద్ కానుకగా 2027 మార్చి 5న రాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ప్రభాస్ స్పిరిట్ కూడా 2027 మార్చి 5న రిలీజ్ కావాల్సి ఉండగా సల్మాన్ కోసం ఈ చిత్రం వాయిదా వేస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

దీంతో తాజాగా స్పిరిట్ రిలీజ్‌పై అప్డేట్ ఇచ్చాడు ప్రభాస్ పీఆర్ఓ. ఈ మేరకు.. "స్పిరిట్' చిత్ర నిర్మాతలు అధికారికంగా స్పష్టం చేశారు.. ఈ చిత్రం అనుకున్న ప్రకారమే శరవేగంగా చిత్రీకరణ జరుగుతుంది. 5 మార్చి 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.. ఎటువంటి వాయిదా లేదు' అంటూ ఓ పోస్టర్ షేర్ చేశాడు. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన అప్డేట్ వైరల్ అవుతుండగా.. ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రంలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుంది.




Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.